# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శుక్రవారం, 26 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 201 | పేజీలు 08 | వెల : 6/-





## కష్టపడండి

# గెలుపు మనదే

**బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కలిసినా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేవు**

**'ఇండియా' కూటమి అధికారంలోకి రాబోతోంది**

**మోడీ హామీలకు గ్యారంటీ ఏది?**

**బీజేపీ వైపే కేసీఆర్ చూపు**

**ప్రజల సొమ్ముతో మోడీ వ్యక్తిగత ప్రచారమా? : కాంగ్రెస్**

**బూత్‌స్థాయి కన్వీనర్ల సమావేశంలో ఖర్గే**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

దేశం కోసం, రాజ్యాంగ రక్షణ కోసం కష్టపడి పని చేయాలనీ, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసినా తమ పార్టీని ఏమీ చేయలేవని ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'ఇండియా' కూటమి దేశంలో అధికారంలోకి రాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ప్రజల సొమ్ముతో వ్యక్తిగత ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చినమేరకు రెండు కోట్ల ఉద్యోగాలకు, ప్రతి ఖాతాలో రూ 15 లక్షలు జమ చేస్తామన్న హామీలకు గ్యారంటీ ఏది? అంటూ మోడీని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అనేక రాష్ట్ర ప్రభుత్వాలను విచ్ఛిన్నం చేసిందన్నారు. బీజేపీతో జర జాగ్రత్త అంటూ రేవంత్‌కు సూచించారు. మోడీ బెదిరింపులకు కాంగ్రెస్ భయపడబోదని హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ బూత్ స్థాయి కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ఇచ్చిన అన్ని హామీలపై ప్రశ్నిస్తామన్నారు. దేశంలో ఏ ఒక్కరికీ పనులు లేకుండా చేశారని విమర్శించారు. పని లేకపోతే ప్రజలకు ఉపాధి ఎలా..? వారి కడుపు ఎలా నిండుతుందని ప్రశ్నించారు. మోడీ ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నామంటూనే బలహీన పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బూత్ ఏజెంట్లు అత్యంత కీలకం

రెండు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయనీ, బూత్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పని చేయాలని ఖర్గే ఈసందర్భంగా సూచించారు. ప్రతిపక్షాలను బీజేపీ భయపెట్టేందుకు ప్రయత్నిస్తోందంటూ చెప్పారు. కానీ బీజేపీకి రాష్ట్రంలో ఎవరూ భయపడరని హెచ్చరించారు. బీజేపీపై కేసీఆర్ ఎప్పుడూ ఆరోపణలు చేయలేదన్నారు. ఆయన బీజేపీకి మద్దతిస్తారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను

మిగతా 8లో..

# కేసీఆర్ కాస్కో..

## ఇది ఇంటర్వెల్ మాత్రమే అసలు సినిమా ముందుంది



**రాష్ట్రాన్ని బీఆర్ఎస్ విధ్వంసం చేసింది..**

**పునర్నిర్మించే మేస్త్రీని నేనే**

**చార్లెస్ శోభారాజ్ బయటకు రావాలి**

**ఫిబ్రవరి మొదటివారంలో మరో రెండు గ్యారంటీల అమలు : సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రాజకీయాలు మాట్లాడొద్దనుకున్నా కానీ మాట్లాడకపోతే పని అయ్యేటట్టు లేదని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాస్కో.. వస్తున్నా అంటూ సవాల్ విసిరారు. 'వారంలో మూడు రోజులు మీ రేవంతన్నగా మీ మధ్యకు వస్తా. అసెంబ్లీ ఎన్నికల్లో బిల్లా రంగాల (కేటీఆర్, హరీశ్‌రావు)కు బుద్ధి చెప్పాం. ఈ ఎన్నికల్లో పొలిమేరలు దాటేదాకా తరుముదాం' అని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇది ఇంటర్వెల్ మాత్రమే, ఇంద్రవెల్లి వేదిక నుంచి అసలు సినిమా మొదలవుతుందని హెచ్చరించారు. బిల్లా, రంగాలు కాదు చార్లెస్ శోభారాజ్ (కేసీఆర్) ఇంటి నుంచి బయటకు రావాలన్నారు. అదిగో పులి వస్తుందంటూ బిల్లా రంగాలు చెబుతున్నారనీ, పులి బయటకు వస్తే వెళ్లేది బోనులోకేనని చెప్పారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసీలో వేసినట్టేనని ఎద్దేవా చేశారు. 'మోడీని ఓడిదాం.. రాహుల్‌ను ప్రధాన మంత్రిని చేద్దాం' అని చెప్పారు. కొన ఊపిరితో ఉన్న బీఆర్ఎస్‌ను బొంద పెడతామన్నారు. మాట్లాడితే తమను మేస్త్రీ అంటూ విమర్శలు చేస్తున్నారని వాపోయారు. 'బిడ్డా.. నేను మేస్త్రీనే మీరు విధ్వంసం చేసిన తెలంగాణను పునర్ నిర్మించే మేస్త్రీని, నిరు ద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి వారి భవిష్యత్తును నిర్మించే మేస్త్రీని తెలంగాణను దోచుకున్న బీఆర్ఎస్‌ను బొందపెట్టి, ఘోరీ కట్టే మేస్త్రీనే' అంటూ ఘాటూగా విమర్శించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యారు యాత్రకు బీజేపీ అడ్డంకులు సష్టిస్తోందని విమర్శించారు. అక్కడ మోడీకైనా, ఇక్కడ కేడీకైనా బుద్ధి చెప్పేది కాంగ్రెస్ మాత్రమేనన్నారు. గోల్కొండ కోటపై మువ్వన్నెల జెండా ఎగరేసామనీ, ఇక ఎర్రకోటపై ఆ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 14 సీట్లను గెలుచుకోవాలన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఇంకో రెండు హామీలను అమలు చేయబోతున్నట్టు రేవంత్ ప్రకటించారు. 3,650 రోజులు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దివాళా తీయించిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. దద్దమ్మలారా? మీరా? మమ్మల్ని ప్రశ్నించేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. అయినా తమను ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలను ఆపలేదన్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు రాష్ట్రంలోని 63 లక్షల రైతుల ఖాతాలకు రైతు భరోసా నగదును బదిలీ చేస్తామన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర ప్రభావంతో కర్నాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. దేశంలో త్యాగం అంటే గాంధీ కుటుంబానిదేనని చెప్పారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆ కుటుంబం ప్రాణాలను సైతం అర్పించిందని గుర్తు చేశారు. పదవులను త్యాగం చేసిన ఘనత సోనియా, రాహుల్ గాంధీకే దక్కిందన్నారు. బీజేపీ నాయకులు అఖండ భారత్ అంటున్నారనీ, గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు ఇచ్చినప్పుడు బీజేపీ నేతలు ఎక్కడున్నారని ప్రశ్నించారు. సొంత ఇల్లు లేని గాంధీ కుటుంబానికి అవినీతి మరకలు అంటించాలని చూస్తారా? అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబాన్ని అవ మానించిన బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో మోడీతో కాంగ్రెస్ యుద్ధం చేస్తుంటే, సందట్లో సడేటమియాలాగా బిల్లా-రంగా లు వీధుల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి యాభై రోజులు కాలేదు.. అప్పుడే హామీలు అమలు చేయడం లేదని విమర్శిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని రేవంత్ ఈ సందర్భంగా చెప్పారు. సభలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బూత్ స్థాయిలో ఎక్కువ ఓట్లు వేయించిన తదితరులను రేవంత్ సన్మానించారు.

## రేవంత్ క్షమాపణ చెప్పాలి..


టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



రైతు భరోసా ప్రారంభించామని పచ్చి అబద్ధాలు చెప్పినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. సిఎం దావోస్ వెళ్లి ప్రపంచ వేదిక పైన పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. అసలు ప్రారంభమే కానీ రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు డబ్బులు ఇస్తున్నట్లు చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపైన రేవంత్ రైతు భరోసా పేరుతో అబద్ధాలు చెపుతుంటే ఇక్కడ రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని మంత్రులు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. 'అంతర్జాతీయ వేదికల పైన అబద్ధం చెప్పినట్టు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. ఉన్న రైతుబంధు ఇవ్వని రేవంత్ రెడ్డి లేని రైతు భరోసా గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. రేవంత్ రెడ్డి 45 రోజుల్లో సాధించింది కేవలం ఢిల్లీ పర్యటనలు చేయడం మాత్రమే. తెలంగాణ

మిగతా 8లో..

## వికసించిన తెలుగు పద్మాలు



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం 2024 పద్మపురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాలలో విశిష్ట సేవలను అందించిన వారికి గణతంత్ర దినోత్సవ నేపథ్యంలో పద్మ పురస్కారాలను అందించడం ఆనవాయితి. తెలుగువారు వెంకయ్య నాయుడు, నటుడు చిరంజీవితో పాటు ఐదు గురికి పద్మవిభూషణ్ ప్రకటించారు. ఈ ఏడాది మొత్త 132 మందికి పద్మపురస్కారాలు ప్రకటించారు. వీరిలో ఐదుగురికి పద్మవి భూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీలు ప్రకటించారు. దేశంలో అత్యున్నత పౌర పురస్కారం భారత్రత్నను బీహార్ జననాయక్ మాజీ సిఎం కర్పూరి ఠాకూర్‌కు ప్రకటించారు.

**పద్మవిభూషణ్ అందుకున్నది వీరే :** ప్రజా సంబంధాల రంగంలో ఎం. వెంకయ్యనాయుడు (మాజీ ఉపరాష్ట్రపతి) , కళారంగంలో వై జయంతి మాల బాలి (తమిళనాడు) కొణిదెల చి రంజీవి , సామాజిక సేవారంగం నుంచి బిందేశ్వర్ పాఠక్ (బీహార్), కళారంగం నుంచే పద్మ సుబ్రమణ్యం (తమిళనాడు) ఈసారి పురస్కారాల్లో పద్మశ్రీలుగా ఎంపికైన వారిలో

మిగతా 2లో..

## ప్రొఫెసర్ కోదండరామ్‌కు


# ఎమ్మెల్సీ పదవి



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలను గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ గురువారం ప్రకటించారు. ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, అమరుల్లా ఖాన్ నియమకం అయ్యారు. ఈ మేరకు రాజ్ భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను తెలంగాణ ప్రభుత్వం నామినేట్ చేయగా.. గవర్నర్ నేడు ఆమోదించారు. అటు టీఎస్ పిఎస్సి ఛైర్మన్ గా మాజీ డిజిపి మహేందర్ రెడ్డి నియామకం అయ్యారు. మహేందర్ రెడ్డి నియామకానికి గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు.

# టిఎస్‌పిఎస్‌సి టీమ్ రెడీ



**ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి**

**సభ్యులుగా అనితా రాజేంద్ర, అమీర్ ఉల్లాఖాన్, యాదయ్య, రామ్మోహన్‌రావు, పాల్వాయి రజనీకుమారి**

**గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదం**

**ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)కి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలకమండలిని నియమించింది. ఛైర్మెన్‌గా మాజీ డీజీపీ పి.మహేందర్‌రెడ్డి నియామకమయ్యారు. సభ్యులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనితా రాజేంద్ర, ఇండియన్ పోస్టల్ సర్వీస్‌లో రిటైర్డ్ అధికారి అమీర్ ఉల్లాఖాన్, జేఎన్టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ నర్రి యాదయ్య, యరబాది రామ్మోహన్‌రావు, పాల్వాయి రజనీకుమారిని ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించి పంపిన ఈ నియామకాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమో దించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అందుకు సంబంధించిన ఉత్తర్వులను గురు వారం జారీ చేశారు. గతంలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవ హారంతో టీఎస్‌పీఎస్సీ అభాసుపాలైంది. నిరుద్యోగులు, రాజకీయ పార్టీల నాయకుల నుంచి తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన దిశగా అడుగులు వేసింది. అందులో భాగంగా ఐఏఎస్ అధికారులు అనితా రామచంద్రన్, వాణీప్రసాద్ బృందాలు కేరళ పీఎస్సీ, ఢిల్లీలో యూపీఎస్సీని సందర్శించి పలు విషయాలను అధ్యయనం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ పర్యటనలో భాగంగా యూపీఎస్సీ ఛైర్మెన్‌తో భేటీ అయ్యారు. అనంతరం టీఎస్‌పీఎస్సీ ఛైర్మెన్, సభ్యుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఛైర్మెన్ పదవి కోసం 50 మంది, సభ్యుల కోసం 321 మంది దరఖా స్తు చేసినట్టు సమాచారం. సెర్చ్ కమిటీ వాటిని పరిశీలించి అర్హుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. దాని ఆధారంగా ప్రభుత్వం కొత్త పాలకమండలిని ఖరారు చేసి గవర్నర్ ఆమోదానికి పంపించింది. గవర్నర్ ఆమోదించడంతో టీఎస్‌పీఎస్సీకి కొత్త పాలకమండలి వచ్చింది. దీంతో నియామకాల ప్రక్రియ వేగవంతం కానుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మెన్ పదవికి

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
26-01-2024
2

## 18 ఏళ్ల నిండిన వారందరికీ రాజ్యాంగం ఓటు హక్కును ప్రసాదించింది.. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనేవారు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, జాతి, కుల, మత, లింగ, వర్ణ భేదాలు, బడుగు, బలహీన వర్గాలు అనే తేడా లేకుండా పద్దెనిమిదేళ్లు దాటిన పౌరులందరికీ రాజ్యాంగం ఓటు హక్కును ప్రసాదించిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున, ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను, కొత్తగా నమోదైన యువ ఓటర్లను జిల్లా యంత్రాంగం తరపున జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం. మకరందు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కె. కృష్ణవేణి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్,వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరు గుర్తెరగాలి

### జాతీయ ఓటరు దినోత్సవంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపు

### ఓటింగ్ లో పాల్గొని భవితను నిర్దేశించుకోవాలని హితవు

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తెరగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ అధ్యక్షత వహించగా, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సందేశం వినిపించారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎన్నికల్లో 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, నలభై శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు ఇంటి నుంచే ఓటు వేసే వెసులుబాటు కల్పిస్తూ ఓట్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని సూచించారు. నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అనే భావన ఎంతమాత్రం సరికాదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని కలెక్టర్ సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో జిల్లాలో 74.67 శాతం పోలింగ్ నమోదయ్యిందని, అంటే ప్రతి నలుగురిలో కేవలం ముగ్గురు మాత్రమే ఓటు వేశారని కలెక్టర్ వివరించారు. త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఓటరు తప్పనిసరి ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం ఏడాది పొడుగునా వేచిచూసే అవసరం లేకుండా, ప్రతి మూడు మాసాలకు ఒకసారి సంవత్సరంలో నాలుగు పర్యాయాలు 18 ఏళ్ళు నిండిన వెంటనే ఓటరుగా నమోదు అయ్యేలా ఎలక్షన్ కమిషన్ వెసులుబాటు కల్పించిందని సూచించారు. మొబైల్ లో ఆన్లైన్ యాప్ ల ద్వారా కూడా ఓటరుగా పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని, ఎక్కడైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను గమనిస్తే ప్రజలు ఫిర్యాదు చేసేందుకు వీలుగా సి-విజిల్ వంటి యాప్ లను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిందని అన్నారు. 2018 ఎన్నికలతో పోలిస్తే గత 2023 శాసన సభ ఎన్నికల సందర్భంగా జిల్లాలో పదింతలు ఎక్కువగా నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులను సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

## ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం

### దేశ భవిష్యత్తు ఓటరు చేతిలో

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం





ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు వజ్రాయుధం అని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.గురువారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు.14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఐసి అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు.ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. 2024వ సంవత్సరంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగ జరుగుతుందని,ఇందులో అర్హులైన ఓటర్లంతా పాల్గొని ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటరుగా మనమంతా బాధ్యతగా వ్యవహరించాలని,ఓటు హక్కు వినియోగించుకోవటంలో గర్వపడాలని , సీనియర్ ఓటర్లు ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు వేస్తూ మనకు ఆదర్శంగా ఉన్నారని ఆయన తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. సీనియర్ సిటిజన్ లకు ఈ సందర్భంగా సన్మానం చేశారు. జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు సక్రమ మార్గంలో, దేశ భవిష్యత్తు దృష్ట్యా ఉపయోగించాలని సూచిస్తూ ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి, ఓటర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై శకటాలు, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు,అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవాపురస్కారాల విషయంలో ఉత్తమ సేవలు,పారామిటర్స్‌లో సాధించిన ప్రగతిని ప్రామా ణికంగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టరు డి.మధుసూదన్ నాయక్, డిఆర్డీఓ విద్యచందన,జిల్లా విద్యాశాఖధికారి సోమశేఖర్ శర్మ,ఆర్.టి.ఓ.మహమ్మద్ గౌస్,డి.డి.సోషల్ వెల్ఫేర్ అధికారి సత్యనారాయణ,బి.సి.వెల్ఫేర్ అధికారిణి జ్యోతి, మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ సత్యనారాయణ,రెవిన్యూ డివిజన్ అధికారి గణేష్,ఫైర్ ఆఫీసర్ జయప్రకాష్, కలెక్టరేట్ ఎ.ఓ.అరుణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద డిగ్రీ విద్యార్థిరేణుకకు జిల్లామొదటి బహుమతి





టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆ),బిచ్కుంద చెందిన' విద్యార్థిని బి. రేణుక మొదటి బహుమతిని కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. అలాగే జుక్కల్ నియోజకవర్గ స్థాయి లో వివిధ కార్యక్రమలు నిర్వహించి, అందులో కూడ కళాశాల విద్యార్థులు అనేక బహుమతులు గెలుపొందారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖిర్జి తెలిపారు. అదే విధంగా నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ ఓటరు దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం, ఓటు విలవను తెలపడం తో పాటు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. చంద్రశేఖర్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం, కామారెడ్డి జిల్లా సంఘం యొక్క క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు మల్లిఖార్జున్ రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ చిన్నారెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, అనంత్ రావ్, వెంకటేశం, శంకర్, బాలకిషన్, రాజవీర్, పూర్ణ చంద్రొదయ కుమార్, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త బిబిచ్కుంద.



కామారెడ్డి జిల్లా బిచ్కుంద లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్యులు ఓం ప్రకాష్ 40 మందిని పరీక్షించగా ఎనిమిది మందికి కంటి లోపం ఉందని నిర్ధారించి వారిని బోధన్ లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రికి కి ఆపరేషన్ కొరకు పంపించడం జరిగిందని లైన్స్ క్లబ్ ఆఫ్ బిచ్కుంద డైమండ్ అధ్యక్షులు డాక్టర్ రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ డాక్టర్ ఓం ప్రకాష్, కార్యదర్శి గోపాల్, డా. రవి, శ్రీధర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## 29 న హైదరాబాద్ లో జరుగు ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### ఎమ్మార్పీఎస్ నేత రూసేగం భూమయ్య మాదిగ....



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ బాన్సువాడ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ దండోరా జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ మలిదశ దండోరా ఉద్యమం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 29 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగ మేధావులు, విద్యావంతులు, ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు మాదిగ జాతి అభివృద్ధిని కోరుకునే ఎమ్మార్పీఎస్ నాయకులందరు తరలిరావాలని పిలుపునిస్తున్నాంఅని తెలిపారు. స్వతంత్రం వచ్చిన నాటి నుండి అన్ని రాజకీయ పార్టీలు మాదిగ జాతిని ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్ప వారి అభివృద్ధికి పాటుపడలేదని, 2023 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు మార్పు కొరకు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కోరుకుని అధికారం కట్టబెట్టారని, వారి నాయకత్వంలో మాదిగ జాతి అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాంఅని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో, జరగబోయే, సమావేశంలో ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో మరోసారి బిల్లు పెట్టి అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని పంపుతారని, మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాంఅని తెలిపారు. అంతేకాక ఎం ఎల్ సి రాజ్యసభ నామినేటెడ్ పదవులలో మాదిగలకు సముచిత స్నానం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాంఅని కోరారు.ఈ సదస్సులో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగ ల అభివృద్ధి కొరకు పలు తీర్మానాలు చేయనున్నామని, భవిష్యత్ కార్యాచరణ ఎమ్మార్పీఎస్ పున: నిర్మాణం మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో బలోపేతం చేసి, మాదిగ జాతి అభివృద్ధికి బాటలు వేయనున్నామని తెలియజే షారు.ఈనెల 29 న జరుగు సదస్సును జయప్రదం చేయాలని కోరడంజరిగింది.మాదిగ జాతి అందరూ ఆహ్వానితులే అందరూ రాగలరని కోరుతున్నాం, అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ, ఉమ్మడి జిల్లాలో సలహాదారులు కంతి పోచీరం మాదిగ,జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెండి యాదవ్,జి. రాములు మాదిగ,లాలు మాదిగ, మాధవరావు మాదిగ,సురేష్ మాదిగ,పోచయ్య మాదిగ, లింగరం మాదిగ, సాయి చరణ్, సతీష్ మాదిగ, తోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

## వికసించిన తెలుగు పద్మాలు

(మొదటి పేజీ తరువాయి)..

ముం దుగా అన్‌సంగ్ హీరోస్ కేటగిరిలో 34 మంది పే ర్లను ప్రకటించారు. కాగా తెలంగాణకు చెందిన ఇద్దరికి పద్మశ్రీలు వచ్చాయి. తెలంగాణ నారాయణపేట జిల్లా దామరగిద్దకు చెందిన బుర్రవీణ వాయిద్యకారుడు దాసరి కొండప్ప, జనగామ జిల్లాకు చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హరికథా కళాకారిణి ఉమామహేశ్వరికి కూడా పద్మశ్రీ పురస్కారం ప్రకటించారు. చిందు యక్షగాన కళాకారుడుగా పేరొందిన జనగామకు చెందిన గడ్డం సమ్మయ్య ఈ కళలో ఐదు దశాబ్దాలుగా తమ ప్రతిభ చాటుకుంటూ వచ్చారు. తన ప్రదర్శనతో పలు సామాజిక అంశాలపై చైతన్యం కల్గిస్తూ, గ్రామీణ ప్రజలలో అక్షరాస్యత కోసం తన వంతు పాత్ర పోషించారు.చిందు యక్ష కళాకారుల సంఘం, తన పేరిట గడ్డం సమ్మయ్య యువ కళాక్షేత్రం వంటి సంస్థలు ఏర్పాటు చేసి యక్షకళలో వారికి ప్రోత్సాహం అందించారు. పూర్తిగా గ్రామీణ పేదకుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన రైతుకూలీగా కూడా పనిచేశారు. యక్షగాన కళను ఆయన తన పూర్వీకులు నుంచి నేర్చుకున్నారు.

**బుర్రవీణా వాయిద్యకారుడు కొండప్ప :** విశిష్టమైన బుర్రవీణా వాయిద్యకళను సజీవంగా ఉంచేందుకు నారాయణపేట జిల్లా దామరగిద్దకు చెందిన దాసరికొండప్ప విశిష్ట పాత్ర వహించారు. బుర్ర వీణ అరుదైన అంతరించిపోతున్న కళగా కొట్టుమిట్టాడుతోంది. దీనిని ఆయన తన తపనతో కళాతపస్విరీతిలో పోషిస్తూవచ్చారు. బుర్రవీణను అత్యంత ప్రత్యేకమైన వెదురుతో రూపొందిస్తారు.

# మత్తు పదార్థాలను అరికట్టడం అందరి బాధ్యత

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



మత్తు పదార్థాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. తేలికగా డబ్బులు సంపాదించవచ్చేనే ఆలోచనతో యువత అక్రమ మత్తు పదార్థాలు రవాణాతో పాటు వాటికి బానిసలవుతున్నారని, ఆదిలోనే గుర్తించి అరికట్టాలని అధికారులకు సూచించారు. కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయుటపై గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ సింధు శర్మతో కలిసి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్ ఫ్రీ తెలంగాణ గా మార్చాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, మన జిల్లాలో కూడా గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం పూర్తిగా అరికట్టుటకు పోలీసు, ఆబ్కారీ, వ్యవసాయ తదితర శాఖలు కంకణబద్దులై పనిచేయాలని కోరారు. గంజాయి సాగు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, కల్లులో అల్ప్రాజోలెం కలుపకుండా కల్లు డీపోలపై గట్టి నిఘా పెట్టాలని అన్నారు. ఒక్క గ్రాము అల్ప్రాజోలెంతో 800 లీటర్ల మత్తు కల్లు తయారుచేయవచ్చని, దీనికి బానిస అయిన వారు 3, 4 రోజులు తాగకపోతే ఫిట్స్ రావడం, పిచ్చిగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే గాక నేరస్తులుగా మరీ ప్రమాదముందని యువత తల్లిదండ్రులలో అవగాహన కల్పించాలన్నారు. ఇటువంటి వారిని ముందుగానే గుర్తిస్తే మానసిక వైద్య నిపుణులచే చికిత్స చేయిస్తామన్నారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటుచేసి ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో (7) గురు యువత మత్తును ఇచ్చే హషీహ్ ఆయిల్ వాడుతున్నారని గుర్తించి పట్టు కున్నామని, ఇది ఆంధ్ర ఒరిస్సా సరి హద్దు ప్రాంతాల నుండి వస్తున్నదని గుర్తించి చర్యలు తీసు కున్నామన్నారు. మత్తు పదార్థాలు వల్ల జరిగే అనర్థాలపై యువతకు సాను కూల దృక్పథందో అవగాహన కలి గించాలని, కళా శాలల దరి దాపుల్లోకి రాకుండా కట్టడి చేయుటకు చర్యలు తీసు కుంటు న్నామని అన్నారు. ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ రవీంద్ర రాజు మాట్లాడుతూ జిల్లాలో విస్తృత దాడులు చేస్తూ గంజాయి వంటి మత్తు పదార్థాల నివారణకు కృషి చేస్తున్నామని, గత బుధవారం 800 గ్రాముల గంజాయి పట్టుకున్నామని అన్నారు. కల్లు డిపోలకు కూడా మత్తు మందు కలప వద్దని ఆదే శించామని, ఇటువంటివి దృష్టికి వస్తే తమకు సమాచార మందించాలని,పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ సమావేశంలో డీఈఓ రాజు,ట్రాన్స్కో ఎస్ ఈ రమేష్ బాబు, డి.ఏ.ఓ.భాగ్యలక్ష్మి, వైద్య శాఖ ప్రతినిధులు వేణుగోపాల్, పద్మజ,సి డబ్ల్యు సి చైర్మన్ సత్య నారాయణ రెడ్డి,డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రాజా రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ.రమేష్, డిఎస్పీ ప్రకాష్, రవాణా శాఖ ఏం.ఐ.శ్రీనివాస్ రెడ్డి, ఆర్.టి.సి. డిపో మేనేజర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ కానిస్టేబుళ్లను అభినందించిన పోలీస్ కమిషనర్



టైమ్స్ అఫ్ వార్త – ఖమ్మం

బంగారు పతకాలు సాధించిన ఏఆర్ కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. జనవరి 21 న ముంబాయిలో జరిగిన 42 .195 కిలో మీటర్ల టాటా ముంబై మారథాన్ రన్ లో విజేతలుగా నిలిచిన ఏఆర్ కానిస్టేబుళ్లు పిల్లి రాజు, ఆర్ ,గోపి, సిహెచ్ శ్రీనివాస్, ఎస్ కె.రఫీ, కె. సురేష్ కుమార్ బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ కార్యక్రమం ఏఆర్ అదనపు డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆరైలు కామరాజు పాల్గొన్నారు.

## 14వ జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీలో తాహశీల్దార్ యాదగిరి రెడ్డి

తుంగతుర్తి జనవరి 25 తెలంగాణ వార్త ప్రతినిధి




తుంగతుర్తి మండలంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మెయిన్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు పలు శాఖల మండల అధికారులు పంచాయతీ సెక్రెటరీలు జడ్ పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీగా పాల్గొని ర్యాలీ తో తాహశీల్దార్ ఆఫీసుకు చేరుకొని ఈరోజు జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా అధికారులతో గ్రామ ప్రజలతో విద్యార్థులతో తహశీల్దార్ యాదగిరి రెడ్డి,డిటి.హరిచంద్ర ప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లోనై ఓటును అమ్ముకోవద్దని ప్రతి భారతీయ పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు ద్వారానే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ కు శాలువాలతో సన్మానం జాతీయ ఓటర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు. పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన సదస్సు ద్వారా తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య ఎంపీడీవో భీమ్ సింగ్,ఎంపీడీవో,సిబ్బంది పలు గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## తల్లాడ ఈవో ఉమను సన్మానించిన జర్నలిస్టులు



టైమ్స్ అఫ్ వార్త – తల్లాడ

తల్లాడ మేజర్ పంచాయతీ ఈవోగా విధులు నిర్వహించి, బదిలీపై పెద్దతండా వెళ్తున్న సువర్ణ ఉమను తల్లాడ జర్నలిస్టులు గురువారం సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఎండీ బహదూర్ తో పాటు జర్నలిస్టులు ఆమెను శాలువాలు,పూలమాలతో సన్మానించి సత్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సురేందర్ రెడ్డి, గొడ్ల బాబురావు, మునుకూరి అప్పి రెడ్డి,షేక్.మెహరాజ్, బిసి అబ్దుల్ మాలిక్, పంచాయతీ సిబ్బంది చాందు, వేలాద్రి, బాబు, మల్లిక, తదితరులు ఉన్నారు.

## బూత్ లెవెల్ మీటింగ్‌కు హాజరైన బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు





టైమ్స్ ఆఫ్ వార్త ు– బాన్సువాడ:

హైదరాబాద్ మహానగరంలోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బూతు లెవెల్ బాన్సువాడ నియోజకవర్గం నుండి ముఖ్యమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయ వంతం చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిటిసిల పురం అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీని వాసరావు తో పాటు ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## క్యారమ్స్ విజేతలు శ్రీనివాసరెడ్డి, సురేష్

### రన్నరప్ గా దివాకర్ గౌడ్, సిరిగాధ ప్రసాద్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యారమ్స్ డబుల్స్ లో శ్రీనివాస్ రెడ్డి, సురేష్ ల జోడి టోర్నీ విజేతలుగా నిలిచారు. గత రెండు రోజులుగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ హాల్లో ఈ పోటీలు నిర్వహించారు. ఆసక్తి గల 16 జోడీలు ఈ పోటీలలో తలపడ్డారు. బెస్ట్ ఆఫ్ త్రీ విధానంలో నిర్వహించిన ఈ పోటీలలో పలువురు ఈ టోర్నీలో హాజరు కాలేకపోవడంతో వారి అంగీకారం మేరకు వాకోవర్ చేశారు. అయితే వరుస విజయాలతో దూసుకెళ్లిన శ్రీనివాస్ రెడ్డి, సురేష్ ల జోడి ఒకవైపు నుంచి ఫైనల్ కు చేరుకోగా మరోవైపు నుంచి దివాకర్ గౌడ్, సిరిగాధ ప్రసాద్ ల జోడి ఫైనల్ కు చేరింది. ఈ టోర్నీలో బెస్ట్ ఆఫ్ త్రీ విధానంలో నిర్వహించిన ఈ మ్యాచ్లో రెండు సెట్లు గెలుపొందిన శ్రీనివాసరెడ్డి సురేష్ ల జోడి ఘన విజయం సాధించి డోర్ ని ఛాంపియన్లుగా నిలిచారు. ప్రత్యర్థి జోడి అయిన దివాకర్ గౌడ్, సిరిగాధ ప్రసాద్ ల జోడి రన్నరప్ గా నిలిచారు. ఈ టోర్నీకి ఆర్గనైజర్లుగా జయపాల్, ప్రమోద్ గౌడ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మండే మోహన్, క్లబ్ సభ్యులు చింతల గంగాదాస్, విఘ్నేష్, పంచ రెడ్డి శ్రీకాంత్, పి. శ్రీకాంత్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురువారం పౌర్ణమి సందర్భంగా మహా అన్నదానం మరియు నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



టైమ్స్ అఫ్ వార్త –ఖమ్మం

సంభాని నగర్ శ్రీ సాయి క్లినిక్ నందు గురువారం బాబా వారికి ఇష్టమైన రోజుగా భావించి అందులో పౌర్ణమి సందర్భంగా సాయిబంధు శిరిడిసాయి ఆధ్యాత్మిక మరియు సాంఘిక సేవాసంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు జాన భాస్కర్ ప్రసాద్ యొక్క ఆశీస్సులతో మహా అన్నదానం మరియు నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని కన్వీనర్ అవుకు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత నార్ల రంగారావు పాల్గొన్నారు. డా|| వికాస్ , డా|| రచన , కత్తురోజు శ్రీనివాసాచారి , పెంట్యాల రామారావు , బొల్లోజు శంకరా చారి , కిలారి రాంబాబు , నాగేశ్వరరావు , జస్వత్ బాబు , మినీ ఫంక్షన్ హాల్ అధినేత ఉదారి రామకృష్ణ , లక్ష్మి మరికొందరు సహకారంతో ఈ కార్యక్రమం జరిగిందన్నారు .

## బోర్లంలో ఏకరూప దుస్తులపంపిణీ

### చేసిన సర్పంచ్ కమటాల సరళ శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ కమటాల సరళ శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రైతుబంధు మండల డైరెక్టర్ పెద్ద పట్లోల దేవేందర్ రెడ్డి, బోర్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, సరితా, శిరీష, పద్మ, శ్రీనివాస్,కే. గంగాధర్, శ్రవణ్ కుమార్, తోపాటు విద్యార్థిని, విద్యార్థులు, ఎస్ఎంసి కమిటీ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డైట్ కాలేజీలో "విద్యారంగ సమస్యలు – పరిష్కారాలు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు నగర అధ్యక్షుడు ఎస్కే అషర్ అధ్యక్షత వహించారు.ముఖ్య వక్తగా వచ్చిన మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సుధాకర్ మాట్లాడుతూ.పాలకవర్గాలు విద్యారంగంపై బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ పోతున్నాయన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయని ఆరోపించారు.విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్లో 10%,రాష్ట్ర బడ్జెట్లో 30%నిధులు ఇవ్వాలన్నారు.కేజీ నుంచి పీజీ వరకు ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు.శాశ్వత భవనాలు,మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించడం సరైన విధానం కాదని,తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలన్నారు. కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సమాజంలో శాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించేలా ఛాత్రో పాధ్యాయులు కృషి చేయాలన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్ మాట్లాడుతూ.ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వాలే కార్పొరేట్ విద్యను పెంచి పోషించడం సిగ్గుచేటన్నారు.విద్యా కార్పొరేటీకరణ,కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో డైట్ కాలేజీ నాయకులు అరవింద్,మహేష్,తరుణ్,డైట్ కాలేజీ లెక్చరర్లు పద్మనాభం సంజీవ్ సోహెల్,అరవింద్,భాస్కర స్వామి,రవీందర్,వెంకటేష్, ఛాత్రో పాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సస్పెండ్

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసులు సస్పెండ్ చేస్తూ జిల్లా అధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వర్ని మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి అవినీతి అక్రమాలకు పాల్పడడంతో పాటు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని విచారణ లో తేలింది. దీంతో శ్రీనివాసును విధుల నుంచి తొలగించినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి గంగు వెల్లడించారు.

## సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని ఉన్నత శిఖరాలను అధిరోదించాలి

### నిజామాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ బాబు




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ తరం విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నిజామాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ బాబు సూచించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోటగల్లి బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 3వ తేదీన సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేత కార్యక్రమానికి సిఐ విజయ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, అందుకు తగిన కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న జన్మించి మహిళల జీవితాలలో వెలుగులు నింపారని ఆయన అన్నారు.ఈ తరం విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్త్రీలకు విముక్తి కల్పించిన మాతృమూర్తి అని ఆయన కొనియాడారు.తన తొమ్మిదవ ఏటా జ్యోతిబాపూలేను వివాహమాడి ఈ సమాజం కోసం తన భర్త నుంచి చదువు నేర్చుకుని అనేక ఇబ్బందులు ఎదుర్కొని మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా అందించాడని అన్నారు.అదేవిధంగా పేదలకు ఉచిత విద్యను నాగపూర్ లో విద్యాలయాలు స్థాపించారని అన్నారు.సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి బాల్యవివాహాలను, అంటరానితనన్ని అంతం చేయాలని అన్నారు. అదేవిధంగా రెండు వేల మంది అనాథలను దత్తత తీసుకున్నారని అన్నారు.విద్యార్థులంతా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జ్యోతిబాపూలే,సావిత్రి భాయి పూలే మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ మాధవి, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు విశాల్, ఉపాధ్యక్షురాలు దీపిక, సందీప్, వేణు, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు బాబురావు, వరదరాజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-01-24)FFBF_times of varha main (13-2).qxd 1/26/2024 5:44 AM Page 4



# ఘనంగా రాజా బహదూర్ వెంకట రాంరెడ్డి నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఆర్ బి వి ఆర్ ఆర్ వర్ధంతి సందర్భంగా వారి యొక్క సేవలను గుర్తు చేసుకొని భవిష్యత్ తరాల యొక్క పేదలకు ఉప యోగపడేలా ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడతామని,ఐక్య వేధిక నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటు వంటి రెడ్డి సామాజిక వర్గం యొక్క వ్యాపార వేత్తలు, ఉద్యోగులు ఆర్థికంగా స్థిరపడిన వారు కూడా రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి దృష్టిలో పెట్టుకొని భవిష్యత్ తరాలకు ఉప యోగపడేలా పేదరికంలో కొట్టు మిట్టాడు తున్న కుటుంబ సభ్యులకు విద్యా, వైద్యం అన్ని రకాలుగా సహకారం చేసే విధంగా ముందుకు రావాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేసారు.

ట్రస్ట్ ఛైర్మన్ నాగర్తి చంద్రారెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట రాం రెడ్డి పేదరికంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న బాల, బాలికల కోసం ఆ కాలంలోనే హైదరాబాద్ నడిబొడ్డున అబిడ్స్ లో పాఠశాలను, హాస్టల్ వసతిని నెలకొల్పడం జరిగిందన్నారు.కుల మతాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి చేయూత ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నాగర్తి చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ బాణాల మల్లారెడ్డి, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి గడ్డం రమేష్ రెడ్డి, భీమ్ రెడ్డి, గంగారెడ్డి, రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరుగా నమోదు చేసుకోండి

- తహశీల్దార్ మహ్మద్ సాదియా సుల్తానా




టైమ్స్ అఫ్ వార్త చంద్రుగొండ

18 సంవత్సరాలు నిండిన వారందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ మహ్మద్ సాదియా సుల్తానా అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని చంద్రుగొండ మండల కేంద్రంలో అధికారులు,విద్యార్థులు,గురువారం ర్యాలీ నిర్వహించారు.ఓటు హక్కు ఉపయోగాలను వివరిస్తూ గ్రామంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు.ఓటును భవిష్యత్ తరాలకు బాటలు వేసే విధంగా ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎల్ ప్రసన్న, ఎంపీడీవో రేవతి,ఆర్ఐ మహ్మద్ అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు,పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణవేణి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,బిఎల్ఓలు,విద్యార్థులు, పాల్గొన్నారు.

# కార్మిక శాఖ ఆధ్వర్యంలో 41 రకాల కంప్యూటర్ కోర్స్‌లను

**యాప్ ద్వారా ఆన్లైన్‌లో ఉచితంగా శిక్షణ**

**ఖమ్మం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.వి.కె. శాస్త్రి, ఎపిపిసి ప్రాజెక్ట్ ఇన్చార్జి డి. ప్రకాష్‌లు**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

యువతలో నైపుణ్యతను పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రోడాక్టివిటీ కౌన్సిల్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో 41 రకాల కంప్యూటర్ కోర్స్‌లను యాప్ ద్వారా ఆన్లైన్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశలు కల్పించడం జరగుచున్నదని ఖమ్మం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్-1 పి.వి.కె. శాస్త్రి,ఎపిపిసి ప్రాజెక్ట్ ఇన్చార్జి డి. ప్రకాష్‌లు తెలిపారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ,ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రొడక్టివిటీ కౌన్సిల్ (ఏపిపిసి) ట్రైనింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ లో నమోదు అయిన కార్మికుల పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్ మరియు రెస్యూమ్ ప్రిపరేషన్ గురించి ఖమ్మం ఎస్ఆర్అండ్‌బి జిఎన్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం 25-01-2024 నాడు వర్క్ షాప్ నిర్వహించారు యువతను ద్దేశించి అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి మాట్లాడుతూ యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రోడాక్టివిటీ కౌన్సిల్ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో 41 రకాల కంప్యూటర్ కోర్స్ లను యాప్ ద్వారా ఆన్లైన్ లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశలు కల్పించడం జరుగుతుందని అన్నారు.

ఎపిపిసి ప్రాజెక్ట్ ఇన్చార్జి డి. ప్రకాష్ మాట్లాడుతూ ఏపీపీసీ, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ శిక్షణ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశలు మెరుగు పరుచుకోవాలి అన్నారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో ప్రోజెక్ట్ లీడ్స్ దాసరి రాజేంద్ర, మండవ వంశీకృష్ణ వారి సిబ్బంది పాల్గొని 222 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

# జనవరి 27న మండల సర్వసభ్య సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జనవరి 27న మండల 21వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపిపి గుర్రం మంగా గౌడ్, ఎంపిడిఓ పి శశికళ లు గురువారం ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సమావేశానికి మండల ఎంపిపి గుర్రం మంగా గౌడ్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. మండలంలోని జడ్పిటిసి, ఎంపిటిసి, మండల కోఆప్షన్ సభ్యులు, మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావలసిందిగా సూచించారు

# చలమల శ్రీనివాసరావు పేరుమీద పది హెక్టార్లలో శృతి వనం




**పోడు పేరుతో అడవిని నరికితే కఠిన చర్యలు తప్పవు**

**త్వరలోనే ఫారెస్ట్, అగ్రికల్చర్, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో క్రాస్ ధా ట్రాప్ సర్వే**

**ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ యు కోటేశ్వరరావు**

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

గొత్తి కోయల చేతిలో దారుణ హత్యకు గురైన ఫారెస్ట్ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు పేరుమీద పది హెక్టార్లలో శృతి వనం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫారెస్ట్ డివిజనల్ అధికారి యు కోటేశ్వరరావు



అన్నారు. గురువారం మండల పరిధిలోని బెండలపాడు, పోకలగూడెం, సెక్షన్ అండ్ బీట్ పరిధిలో ఉన్న ప్లాంటేషన్ పనులను ఆయన సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని సిహెచ్ శ్రీనివాసరావు మెమోరియల్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.చలమల శ్రీనివాసరావు అటవీ సంరక్షణలో అతని చివరి బొట్టు వరకు పోరాడి అమరుడయ్యారని గుర్తు చేశారు. ఆయన జ్ఞాపకాలు చిరకాలం ఉండేలా ఇటీవల కాలంలో ఫారెస్ట్ ఇంటెలిజెన్స్ అధికారులు ఆ ప్రాంతాన్ని పర్యటించి ఆ ప్రాంతానికి ఆయన పేరు చిరస్మయంగా ఉండేలా వనం ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని నేడు ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. కొంతమంది గొత్తికోయలు బెండలపాడు పరిధిలోని పది హెక్టార్లలో మళ్ళీ ప్రవేశించడం జరిగిందన్నారు. గతంలోనే వారి వద్ద ఎక్కువ మొత్తంలో పోడు భూమి ఉన్నదని తమ దృష్టికి వచ్చిందన్నారు. త్వరలోనే సర్వే నిర్వహించి. వారి బతుకు తెరువు దృష్టిలో పెట్టుకొని వారందరికీ త్వరలోనే కౌన్సిలింగ్ ద్వారా శాంతియుత వాతావరణంలో చర్చలు జరిపి. ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ఇచ్చి అనంతరం బౌండ్రి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే కొంతమంది పోడు పట్టాలు వస్తాయని పోడు నరికే ప్రయత్నం చేస్తున్నారని అలా చేస్తే చట్టపరంగా చర్యలతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామన్నారు. కొంతమంది ఫారెస్ట్‌కు ఆనుకొని ఉన్న భూముల్లో పంట సంరక్షణ కోసం ఉచ్చులు, విద్యుత్, అమర్చడం ద్వారా అడవి జంతువులు వాటి భారిన పడి బలవుతున్నాయన్నారు. త్వరలోనే ఫారెస్ట్,అగ్రికల్చర్,విద్యుత్ శాఖ, సంయుక్త ఆధ్వర్యంలో క్రాస్‌ధా ట్రాప్ సర్వే నిర్వహించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎల్లయ్య ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి మార్గం చూపుతున్న అక్షయ సంస్థ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అక్షయ ఇన్స్టిట్యూట్ బాన్సువాడ బండ గల్లి, గూడెం గల్లి , ఇబ్రహీంపేట గ్రామమహిళలకు 30 రోజులు టైలరింగ్ నేర్పించి, వారికి సర్టిఫికెట్ ఉచితంగా అందించడం జరిగింది. ముఖ్య అతిథులు అక్షయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. భూపాల్, తోపాటు నేర్పించే టీచర్స్ లక్ష్మి, సమీరా, అమీర్, తదితరులు పాల్గొని సర్టిఫికెట్ వలన ఉపయోగాలు తెలుపుతూ మా సంస్థలో ఉద్యోగం కల్పిస్తామని తెలియజేసినారు. వారికి అల్లికలు మగ్గం వర్క్ నేర్పించమని విద్యార్థులు కోరగా, వారి కోరిక మేరకు బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్, టైలరింగ్, నేర్పిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలోఅక్షయ సంస్థ ప్రతినిధులు,శిక్షణ పొందిన మహిళలు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఉదయం 9 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.రిపబ్లిక్ డే వేడుకకు ప్రజా ప్రతినిధులు,పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతు ఇదివరకే నిర్వహించిన సమీక్షలో అధి కారులకు సూచించారు.వేదిక, ఎగ్జిబిషన్ స్టాల్స్,శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్ల గురించి పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో ఐ.డీ. ఓ.సీలో సమావేశం నిర్వ హించి కీలక సూచనలు చేశారు.ఈ మేరకు సంభందిత అధికారులు పోలీస్ పరేడ్ మైదానంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.

# అన్నపురెడ్డిపల్లి శివాలయంలో చండీ హెూమం



టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

పౌర్ణమిని పునస్కరించుకొని అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో పురోహితులు ఘనంగా చండీ హెూమం నిర్వహించారు. ఈ చండీ హెూమాన్ని తిలకించడానికి అన్నపురెడ్డిపల్లి మండలం తో పాటు దూర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ చండీ హెూమంలో రాజాపురం గ్రామస్తులు రమేష్ దంపతులు, అన్నపురెడ్డిపల్లి గ్రామస్తులు పాడ్డియ జోగారావు దంపతులు చండీ హెూమంలో పాల్గొన్నారు. హెూమం అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ప్రతి ఒకరు ఓటుహక్కు విలువ తెలుసుకోవాలి

**విద్యార్థుల ర్యాలీ, మానవహారం**




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కస్తూర్బా గాంధీ విద్యా లయ బాలికలు, అధ్యాపకులు,అధికారులతో కలిసి ప్రతి ఒకరు ఓటు హక్కు విలవను తెలుసు కోవాలని,కేజీబీవీ బాలికలు అధికారులతో కలిసి, జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలనుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తోపాటు,మానవ హారం నిర్వ హించారు.ఈ సందర్భముగా అధికారులు మాట్లా డుతూ ఓటు అక్కుపై,ప్రతి ఒకరు అవగాహన పెంపొందించు కోవాలని,ఓటు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే ప్రజాస్వామ్య వ్యవస్థపైన,విద్యార్థులకు అవగాహన కల్పించారు.మనకు నచ్చిన నాయకులను ఎన్నుకునే అవకాశం ఓటుద్వారానే సాధ్యమౌతుందని అన్నారు.ఈ కార్య క్రమములో తహసీల్దార్ షబ్బీర్,ఎం డి ఓ శ్రీమతి క్రాంతి, ఎస్ ఐ సుదీర్ రావు.కె జి బీ వి ప్రత్యేక అధికారిని సి హెచ్ ప్రగతి,అధ్యాపక బృందం. తదితరులు పాల్గొన్నారు..

# మాక్లూర్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం

**పాల్గొన్న వివిధశాఖల అధికారులు.**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ప్రతీ ఒక్క పేద కుటుంబం ఎన్ని పథకాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చని,ఏ పి ఓ ఓంకార్, స్థానిక సర్పంచ్ బి అశోక్ రావు ప్రజలకు సూచించారు..వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా గురువారం మాక్లూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరు పాల్గొని ఈమేరకు వికసిత్ భారత్ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబం అర్హులేనన్నారు.ప్రజలు తమ ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలను కలిగి ఉండాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అనేకమంది లబ్ది పొందుతున్నారని ప్రతి ఒక్కరూ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.పేదలు నిర్మించుకునే ఇంటి కోసం కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద రెండు లక్షల రూపాయలను అందజేస్తుందని,ముద్రలోన్ల ద్వారా చిరువ్యాపారులకు చేయూతనిస్తుందన్నారు.ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ పథకంఅమలు చేశామన్నారు.ఉజ్వల స్కీం ద్వారా పేదలకు వంట గ్యాస్ కనెక్షన్లు అందజేస్తూ సబ్సిడీని అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు,అనేక నిధులను పంపిణీ చేస్తుందని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడం కోసమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర పేరిట కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.ఒక్క లబ్ధిదారుడు ఎన్ని పథకాలు కైనా దరఖాస్తు చేసుకో వచ్చని అన్ని పథకాలకు అర్హులే అని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉచితంగానే బ్యాంకు ఖాతాలను తెరుచుకునే వీలును కల్పించిందని,ఈఖాతాలలో పథకాలకు అర్హులైన వారికి డబ్బులు జమ చేయబడ తాయని తెలిపారు.ఈసందర్భంగా డ్రోన్ ద్వారా ఎరువుల స్ప్రే పై ప్రత్యక్షంగా రైతులకు చూపించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు వ్యవసాయశాఖ,పశువైద్య, వైద్య, ,వివిధ శాఖల అధికారులు, వీడిసి నాయకులు, ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.24 కోట్ల విలువ చేస్తే ధాన్యం పక్కదారి

**నాలుగు రైస్ మిల్లులపై కేసు నమోదు**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని నాలుగు రైస్ మిల్లులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ కుమార్ తెలిపారు. గత సీజన్ కు సంబంధించి ఈ మిల్లుల యాజమాన్యాలు పెద్ద ఎత్తున సీఎంఆర్ ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు సమాచారం. పౌరసరఫరాల శాఖ డిఎం జగదీష్ ఫిర్యాదు మేరకు వర్ని పిఎస్ లో నాలుగు మిల్లులపై కేసు నమోదు చేశారు. మొత్తం రూపాయలు 24 కోట్ల ధాన్యం అమ్ముకున్నట్లు విచారణ లో తేలింది. ఓ మిల్లు యజమాని ఏకంగా 8 కోట్ల ధాన్యాన్ని బయట వ్యాపారులకు అమ్ముకున్నట్లు తెలిసింది. అయితే నాలుగు మిల్లుల పేర్లను తెలిపేందుకు అధికారులు నిరాకరించారు. త్వరలోనే ఈ మిల్లులను సీజ్ చేయనున్నట్లు సమాచారం.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
26-01-2024
5

# కాంగ్రెస్ రాజ్యమా..ఖాకీల రాజ్యమా..?

**అక్రమ కేసులు పెడితే సహించేదే లేదు...**
**చూస్తూ ఊరుకోబోం**
**బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ఓర్వలేక**
**కార్యకర్తలపై అక్రమ కేసులు**
**కాంగ్రెస్ కక్షపూరిత వైఖరి**
**ఎక్కువకాలం నిలబడదులి**
**ఇలానే కక్షపూరితంగా వ్యవహరిస్తే**
**ప్రజలే తిరగబడుతారు**
**బీఆర్ఎస్ హయాంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ తో**
**ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నాం**
**జగిత్యాల జైలులో ఉన్న బీఆర్ఎస్ సర్పంచ్ ను**
**పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ రాజ్యమా లేదా ఖాకీల రాజ్యమా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తే సహించేదే లేదని, చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన అక్రమ కేసులు ఎదుర్కొంటు అరెస్టయ్యి జగిత్యాల సబ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ నేత, హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డిని గురువారం ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఎమ్మెల్సీ కవిత వెంట మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఉన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ అధికారం మారగానే సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డిని కక్షపూరితంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అక్రమంగా సంబంధం లేని కేసులో ఇరికించి అరెస్టు చేయించి జైలులో పెట్టించారని తెలిపారు. గతంలో ఎప్పుడు జరగనంత బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ హయాంలో జగిత్యాల ప్రాంతం అభివృద్ధి చెందిందని, దాన్ని ఓర్వలేక తమ పార్టీ సర్పంచ్ ను జైలులో వేయడం దారుణమని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కక్షపూరిత వైఖరితో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించడాన్ని చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. చట్టపరంగానే కాకుండా వీధుల్లో, ప్రజాక్షేత్రంలో తాము ఎదుర్కొంటామని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నామని, ఏ పార్టీ కార్యకర్తలపై అయినా తాము రాజకీయంగా పోరాటం చేశాము తప్పా చట్టాన్ని, పోలీసులను వాడుకొని ఇలా కక్ష పూరితంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. ఇది కాంగ్రెస్ రాజ్యమా... ఖాకీల రాజ్యమా అన్నట్లు రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఉన్నదని తెలిపారు. ప్రతీ నియోజక వర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత వైఖరిని ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. ఇటువంటి వైఖరి ఎక్కువ రోజులు నిలబడదని, ప్రజలు తిరగబడుతారని స్పష్టం చేశారు. అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలు కోసం పనిచేస్తూ హామీల అమలుకు ప్రయత్నం చేయాలని సూచించారు. యూనివర్సిటీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థినులను మహిళా పోలీసులు జుట్టుపట్టి లాగి పడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ పోలీసులు ఈ రకంగా వ్యవహరించలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఒరవడి ప్రారంభమైందని, ఇలాంటి అధికారం పోలీసులకు ఇచ్చి ఇది కాంగ్రెస్ రాజ్యమా లేదా ఖాకీల రాజ్యమా అన్నట్లు చేస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. ఉద్యమాలు, పోరాటాలు చేసి వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఇదే ఖాకీల మీద, కాంగ్రెస్ పార్టీ మీద ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము కాబట్టి అదే స్ఫూర్తితో ముందుకెళ్దామని అన్నారు. అంతిమంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## ఓటర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**ఓటును భవిష్యత్ తరాలకు బాటలు వేసేవిదంగా ఉపయోగపడాలి**

**- సబ్ ఇన్స్ స్పెక్టర్ సయ్యద్ షాహినా**




టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

ఓటును భవిష్యత్ తరాలకు బాటలు వేసే విధంగా ఉపయోగించుకోవాలని దీనిని దృష్టిలో పెట్టుకొని 18 సంవత్సరాలు నిండిన వారందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్ స్పెక్టర్ సయ్యద్ షాహినా అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో అధికారులు, విద్యార్థులు, గురువారం ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు ఉపయోగాలను వివరిస్తూ గ్రామంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటును భవిష్యత్ తరాలకు బాటలు వేసే విధంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ పద్మ, రెవిన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బిఎల్ఓలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## .ఐ ఎఫ్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత కార్మిక సంఘాల సమాఖ్య నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లి వద్ద క్యాలెండర్ స్టిక్కర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ముత్తెన్న, ఎం. సుధాకర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కనీస వేతనాల 5 జీవోల గెజిట్ చేయాలనీ, మిగతా 68 షెడ్యూల్డ్ జీవోలు పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు సవరించాలన్నారు. ఆటో,మోటార్, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. యూనివర్సిటీ, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల నాన్ టీచింగ్, వర్కర్లకు, మున్సిపల్, గ్రామ పంచాయితీ, మిషన్ భగీరథ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్,ఎం.వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేశ్, జిల్లా నాయకులు డి. కిషన్,బి.మురళి, సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల పట్ల జాలి, దయా, కనికరం కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**జంతు సంక్షేమ అవగాహన కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జనవరి 14 నుంచి 30 వరకు ప్రతి ఏటా జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిర్వహించబడతాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ రాజీవ్ గాంధీ హనుమంతు జంతు సంక్షేమం పట్ల అవగాహన కరపత్రములను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ కల్మేశ్వర్ సింగేనవార్, అదనపు కలెక్టర్లు చిత్ర మిశ్ర, పి. ఆదిరెడ్డి, నిజాంబాద్ మున్సిపల్ కమిషనర్ ఎం. మకరంద్, ఆర్డీవో, జిల్లా పశువైద్య పశుసంవర్ధక అధికారి, పశుసంవర్ధక సహాయ సంచాలకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జంతు సంక్షేమ పట్ల అవగాహన పెంపొందించుకొని మూగజీవాల పట్ల జాలి, కరుణ, దయ కలిగి ఉండాలని కోరారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులలో జంతు సంక్షేమ పట్ల అవగాహన పెంపొందించుటకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ సూచనలు అనుసరించి జంతు సంక్షేమ పక్షోత్సవాల భాగంగా, విద్యాశాఖ సహకారంతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు జంతు సంక్షేమ గురించి వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ వి. జగన్నాథ చారి, జిల్లా పశు వైద్య పశుసంవర్ధక అధికారి తెలియజేశారు.

## స్టేట్ లెవెల్ తైక్వాండో లో జిల్లా క్రీడాకారుల సత్తా




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్లో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. హైదరాబాద్ లోని యూసుఫ్ గూడలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి తెక్వాండో ఛాంపియన్ షిప్ లో నిజామాబాద్ తైక్వాండో సబ్ జూనియర్ క్రీడాకారులు సత్తా చాటారు. ఇందులో గోపి కృష్ణ గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి తైక్వాండో కు ఎంపికయ్యాడు. అదేవిధంగా సహస్ర రాథోడ్ సిల్వర్ మెడల్, భవ్య , చంద్ర ఆదిత్య, మోక్షిత్ బ్రాంజ్ మెడల్స్ సాధించారని జేసీఐ ప్రెసిడెంట్, నిజామాబాద్ జిల్లా తైక్వాండో కార్యదర్శి కే. మనోజ్ కుమార్ తెలిపారు. ఈ క్రీడాకారులు రానున్న కాలంలో మరిన్ని మెడల్స్ సాధించాలని ఆయన కోరారు. గెలుపొందిన క్రీడాకారులను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, గ్రాండ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ అభినందించారు.

## భూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ శిభిరానికి తరలి వెళ్లిన మండల నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కాంగ్రెస్ నాయకులు, ఎల్ బి స్టేడియంలో జరిగే, బి ఎల్ ఏ బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ శిబిరానికి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పి వినయ్ కుమార్ రెడ్డి తో,మాక్లూర్ మండల నాయకులు బయలుదేరారు. వెళ్లిన వారిలో వినయ్ రెడ్డీ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాష్, శ్రీకాంత్ ఆరిఫ్ పుప్పల చిన్న వినోద్, రాజు శ్రీను మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బూత్ లెవల్ అధ్యక్షులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిలబస్ ను వెంటనే పూర్తి చేయాలి

**పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో డిఐఈఓ కు వినతి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిలబస్ ను వెంటనే పూర్తి చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో డి ఐ ఈ ఓ ఎల్.రఘురాజుకు నగర పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేవలం ఇప్పటివరకు 70% మాత్రమే సిలబస్ పూర్తయిందని,వెంటనే పూర్తి చేయాలని, ప్రాక్టికల్ దగ్గరికి వస్తున్నా గానీ చాలా కాలేజీలలో కెమికల్స్, ప్రాక్టికల్ పరికరాలు లేవని,సమ్మర్లో పేద విద్యార్థులకు ఎంసెట్ నీట్ కోచింగ్ ఇవ్వాలని,పరీక్ష సెంటర్ల విషయంలో కార్పొరేట్ కాలేజీల అగడాలని అరికట్టాలని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు సెల్ఫ్ సెంటర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర పి.డి.ఎస్.యూ నాయకులు వంశీ,గంగాధర్,గణేష్,సృజన్,సిద్దార్థ,నవతేజ్,శంకర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా పని చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పార్టీ పోలింగ్ బూత్ నాయకులు పనిచేయాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు సూచించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురువారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బూత్ లీడర్ కన్వెన్షన్ నిర్వహించగా, ఈ సమావేశానికి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మండలం,పట్టణంలోని పోలింగ్ బూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనడం జరిగిందని తెలిపారు.సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బూత్ స్థాయి నాయకులకు దిశానిర్దేశం చేశారన్నారు.అదేవిధంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ రాష్ట్రంలో ముగిసిన శాసనసభ ఎన్నికల్లో బూత్ స్థాయి నాయకుల కష్టం వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను పథకాలను సైతం వారే ప్రారంభిస్తారని తెలిపారని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఇతర పథకాలను సైతం ప్రవేశపెడతామని, పార్టీ కోసం కష్ట కాలంలో పని చేసిన నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటామని,కార్యకర్తలకు అన్ని విధాల న్యాయం చేకూరిలే కార్యాచరణ రూపొందిస్తున్నాని రూపొందిస్తున్నామని సమావేశంలో ఖర్గే తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, నాయకులు మాసు సంతోష్, వేల్పుల శంకర్, నరసింహ తిరుపతి, మామిడి గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

**నగర మేయర్ దండు నీతూ కిరణ్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. విశ్వ వికాస్ హై స్కూల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి మేయర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆటల పోటీలలో పాల్గొనటం ద్వారా విద్యార్థులలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. పోటీలో గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా నిత్యం సాధన ద్వారా విజయం వైపు పయనించే విధంగా కృషి చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అప్పారావ్, ప్రిన్సిపల్ సుస్మిత ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబీర్ ను సన్మానించిన

**మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి....**

టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:

గాంధీభవన్ లో గురువారంనూతనంగా నియామితులైయిన ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారులుగ నియమితులైన మొహమ్మద్ అలీ షబ్బీర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన మాజీ శాసనసభ్యులు,బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,ఏనుగు రవీందర్ రెడ్డి వారితోపాటు ఎలా మంచిలి శ్రీనివాస్, ప్రతాప్ సింగ్ రాథోడ్, సోమశేఖర్ , కమలాకర్ రెడ్డి,మాసాని శ్రీనివాస్ రెడ్డి , కొత్తకొండ భాస్కర్ , నర్ల సురేష్ గుప్తా, నర్ల రత్న కుమార్ గుప్తా, ,మైనార్టీ సోదరులుఅఫ్రోజ్, తోపాటు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-01-24)FFBF_times of varha main (13-2).qxd 1/26/2024 5:44 AM Page 6



# ఆర్ ఓ బీ పనులను ప్రారంభించిన ధర్మపురి, ధన్పాల్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు పట్టణంలో అర్సపల్లిలో 137.5 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో నూతనంగా నిర్మించే రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎంపీ ధర్మపురి అరవింద్,అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఇందూర్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రోడ్స్, రైల్వేస్ అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతుందని, కేంద్రం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని,జిల్లా అభివృద్ధికి కూడా కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా ఉపా అధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ కార్పొరేటర్ లావణ్య నవీన్, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రవంతి రెడ్డి, కార్పొరేటర్స్ న్యాలం రాజు,సుక్క మధు,ఎర్రం సుదీర్,సుంకరి నారాయణ, పంచారెడ్డి ప్రవళిక,మండల అధ్యక్షుడు గడ్డం రాజు,పుట్ట వీరేందర్, రోషన్ లాల్ బోర, బిజెపి నాయకులు బట్టికిరి ఆనంద్, మఠం పవన్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భూపల్లి గుట్ట పైన వైభవంగా అంబరీశ్వర ఆలయ ఉత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో నీ గుట్ట పైన వెలసిన అంబరీశ్వరుని ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి శివుని అభిషేకం,పూజలు నిర్వహించారు.అంతేకాకుండా గుట్టపై ఉన్న శివాలయం ముందర భక్తులు హెూమం నిర్వహించారు.గ్రామానికి చెందిన యువకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గుడిమెట్ మహాదేవుని పీఠాధిపతి శివుని ప్రవచనాలు వివరించారు.ఈ జాతర కు ప్రత్యేకత ఉంది.34 సంవత్సరాల క్రితం యువకులు ఈ జాతరను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు.ఉత్సవాల లో మాజీ జెడ్పి టిసి పడిగేల రాజేశ్వరరావు,మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, పద్మాజివాడి సింగిల్ విండో చైర్మన్ గంగాధర్,ఆలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి,ఎస్ రమేష్ విట్టల్ రావు తదితరులు పాల్గొన్నారు

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల తహసిల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. పట్టణంలో గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది కళాశాల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట మానవాహారం నిర్వహించి, ఓటరు ప్రతిజ్ఞను చేశారు. ఈసందర్భంగా మండల తహశీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కు ఓటు అని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు ఓటర్ గా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు హక్కును సరైన మార్గంలో వినియోగించుకొని,సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం కృష్ణయ్య, మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుట్రపూరితంగా దీక్షా శిబిరం ఎత్తివేత యత్నాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో ఉద్యోగాలు కోల్పోయిన డిస్మిస్ కార్మికులను ఉద్యోగాలు తీసుకోవాలని సుమారు 7100రోజులకు పైగా రిలే దీక్ష చేస్తూ, పోరాటం చేస్తున్న డిస్మిస్ కార్మికుల దీక్ష శిబిరాన్ని సింగరేణి యాజమాన్యం, గెలిచిన సంఘాలు,ప్రజాప్రతినిధులు ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తున్నాయని డిస్మిస్ కార్మిక సంఘం నాయకులు, ఏఐఎఫ్టియు, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. గురువారం డిస్మిస్ కార్మికుల దీక్షా శిబిరంలో వారు మాట్లాడుతూ, గతంలో జిఎం కార్యాలయం సమీపంలో ఉన్న దీక్ష శిబిరాన్ని అపోజిట్ తొలగించగా,రోడ్డు పక్కన శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తున్నారని, ఇక్కడ నుండి సైతం శిబిరాన్ని తొలగించేందుకు సింగరేణి యాజమాన్యం కుట్రపూరితంగా ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. డిస్మిస్ కార్మికులను దీక్షలు, పోరాటాలు సజావుగా జరిగేలా శిబిరాన్ని కొనసాగించాలని,లేని పక్షంలో ఎలాంటి షరతులు లేకుండా డిస్మిస్ కార్మికులందరికీ ఉద్యోగాలు కల్పిస్తూ, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకుడు జి అంజయ్య, ఏఐఎఫ్టియు నాయకుడు ఎం పోషమల్లు, డిస్మిస్ కార్మిక సంఘం నాయకులు కే శ్రీనివాస్, పి లక్ష్మి, పోషవ్వ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బహుమతులకై మా ఊరు సేవా సంఘం చేయుత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని 2వ జోన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయుటకై మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణికి వెయ్యి రూపాయల నగదును అందించి, ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎంవిఎస్ ప్రసాద్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్యదర్శి,కార్పొరేట్ చర్చల ప్రతినిధి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ లు డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మెడికల్ ఫిట్నెస్ పూర్తి చేసుకుని, సింగరేణిలో ఉద్యోగంలోకి చేరడానికి వేచి చూస్తున్నా డిపెండెంట్ ఉద్యోగులను వీలైనంత తొందరగా విధుల్లోకి చేర్చుకోవాలని యాజమాన్యం కోరడం జరిగిందని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోకుండా యాజమాన్యం ఆలస్యం చేస్తుండటంతో వారి కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వెంటనే యాజమాన్య స్పందించి, తొందరగా డిపెండెంట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఏఐటీయూసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, యూనియన్ నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడిగా కట్ల శ్రీనివాస్



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కట్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గురువారం పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో శ్రీనివాస్ ఆయన ప్రత్యర్థి రవీందర్ పై 15 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈఎన్నికలకు పరిశీలకులుగా శంకర్, లక్ష్మణ్, సాంబమూర్తి లు వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అసోసియేషన్ లో మొత్తం 45 మంది సభ్యులు ఉండగా, శ్రీనివాస్ కు 30ఓట్లు పోల్ కాగా ఆయన ప్రత్యర్థి రవీందర్ కు 15 ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. అనంతరం ఎన్నికల్లో గెలుపొందిన కట్ల శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, సంఘం అభివృద్ధితో పాటు సభ్యుల హక్కుల ధ్యేయంగా పనిచేస్తానని, తనపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన సభ్యులందరికీ ఋణపడి ఉంటానని తెలిపారు. ఎవరికీ ఎలాంటి సమస్య ఉత్పన్నమైన, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్ఎంపి,పిఎంపి సభ్యులందరూ ఒకే కుటుంబముగా ముందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. త్వరలోనే సభ్యులతో సమావేశం నిర్వహించి, సమిష్టి ఆలోచనలతో విధివిధాలు రూపొందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజును సెలవుగా కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## నమో నవమాత్ ధత్త వర్చువల్ సమ్మేళనంలో

## ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ





పోలింగ్ రోజును సెలవు దినముగా కాకుండా రాజ్యాంగం మనం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఆలోచించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో మాణిక్ బండార్ కాకతీయ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన నమోనవ్ మాత్ ధత్త సమ్మేళనంలో వర్చువల్ స్క్రీన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ నూతన ఓటర్లకు అందించిన సందేశాన్ని రక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు ఓటు హక్కు అనేది ఒక వజ్ర ఆయుధం అని, ఒకప్పుడు ఓటు హక్కు రాజులకే ఉండేది, రాజు అనేవాడు రాణుల కడుపులో నుంచి పుడితే, మన భారత రాజ్యాంగం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కుల మత, లింగ, బేధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు కల్పించి, నాయకుడు అనేవాడు ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చేలా ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. కాబట్టి కొత్తగా ఓటు హక్కు కలిగిన వారు పోలింగ్ రోజు సెలవు దినంగా చూడకుండా ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాఅధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రవంతి రెడ్డి, కార్పొరేటర్స్ పంచారెడ్డి ప్రవళిక, పంచారెడ్డి లావణ్య, లింగం, ఎర్రం సుదీర్, బూర్గుల వినోద్, మాస్టర్ శంకర్, బంటు వైష్ణవి, రాము, ఇప్పకాయల కిషోర్, మండల అధ్యక్షుడు గడ్డం రాజు, రోషన్ లాల్, పుట్ట వీరేందర్, బిజెపి, బీజేవైఎం నాయకులు చిరంజీవి, మఠం పవన్, బట్టికిరి, ఆనంద్, ఇందూర్ సాయి, రామడుగు భగత్, కులేరు సన్నీ, ప్రసన్న కుమార్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రామయ్య ను అభినందిస్తున్న జైళ్ల శాఖ డిజి సౌమ్య మిశ్రా

## జైలర్ రామయ్య కు రాష్ట్రపతి అవార్డ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

జైళ్ల శాఖ ప్రధాన కార్యాలయంలో జైలర్ గా విధులు నిర్వహిస్తున్న యడారి రామయ్య కు ప్రెసిడెంట్ మెరిటోరియస్ సర్వీస్-2024 అవార్డు సాధించారు.యెడారి రామయ్య 1999 లో, డిప్యూటీ జైలర్ గా ఉద్యోగం పొంది, రాజమండ్రి, చర్లపల్లి కేంద్ర కారాగారాలు. విజయవాడ జిల్లా జైలులో విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ప్రిజన్ హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. కాకతీయునివర్సిటీ పరిధిలో, పిజి (ఎకనామిక్స్) 4 వ ర్యాంక్ పొందారు. భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం రామానుజ పురం గ్రామానికి చెందిన రామయ్యకడు నిరుపేద కుటుంబంనుండి ఈ సాయికి ఎదిగారు. అవార్డు వచ్చిన రామయ్య ను జైళ్ల శాఖ డిజి సౌమ్యమిశ్రా, జైళ్ల శాఖ ఐ జీ లు, డిఐజీలు అభినందించారు..

# ఆంజనేయులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇటీవల పాత బస్టాండ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుంచాల ఆంజనేయులు కుటుంబానికి గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దుర్గయ్య మాట్లాడుతూ, ఆంజనేయులు సంఘంలో కోశాధికారిగా బాధ్యతలు నిర్వహించారని, ఆంజనేయులు మరణం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు కుటుంబ సభ్యులకు సంఘం ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ధర్మయ్య, సభ్యులు చంద్రయ్య, లింగయ్య, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఓటర్ల ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గురువారం బాన్సువాడ గ్రామీణ మండలం పరిధి లోని ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు యొక్క ప్రాముఖ్యత పై బాన్సువాడ ఆ ర్డి ఓ భుజంగ్ రావు విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వర ప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్,అధ్యాపకవిద్యార్థిని,విద్యార్థులు,పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
26-01-2024


## ఎమ్మెల్సీ ప్రో. కోదండరాంకు శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రో. కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల కామారెడ్డి జిల్లా టి జె ఎస్ పార్టీ జిల్లా కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జడల రజనీకాంత్ మాట్లాడుతూ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నియామకం అయిన తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సార్ కు అభినందనలు తెలియచేశారు. ఇది తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం అని, అనేకమంది ఉద్యమకారుల పోరాటాల సమిష్టి ఫలితమని అన్నారు. తెలంగాణ ఉద్యమ మలిదశ పోరాటంలో కీలకంగా వ్యవరించి తెలంగాణ సాధన కోసం నిరంతరం శ్రమించిన పోరాట యోధుడు అని అన్నారు. ఈ పదవి రేపటి ప్రజాస్వామిక పాలనకు ఒక మార్గం చూపె విధంగా ఉంటుందని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన కోదండరాం కు ఇది సముచిత గౌరవం అని, కాంగ్రెస్ తో పొత్తు ధర్మంలో భాగంగా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతూ గెలుపుకు తీవ్ర ప్రయత్నాలు చేసిన టీజెఎస్ ని గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ కి కామారెడ్డి జిల్లా టీజేఎస్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించి, ఉద్యమ రథసారథిగా ఉండి స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనకే దక్కింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సం.ల కాలంలో ప్రజలను మోసం చేసి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను అన్ని వర్గాలను మోసం చేసిందని, ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ లో పొత్తు తో బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన మేధస్సును గుర్తించి ఉద్యమకారునికి అసలైన గౌరవం దక్కిన రోజు ఈరోజే అని అన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి ప్రధాన పాత్ర పోషించి అందరికీ అన్యాయం జరిగింది. కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో అధికారం కట్టబెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కోదండరాం సార్ యొక్క సలహాలు సూచనలు తీసుకుంటూ ప్రజా పరిపాలన నిర్వహిస్తారని అన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ సమాజశాస్త్ర విభాగం నుంచి డాక్టరేట్ అందుకున్న కొత్తూరు ప్రమోద్ కుమార్

**ప్రమోద్ కుమార్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూనే తన పరిశోధనను కొనసాగించారు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఉస్మానియా యూనివర్సిటీ సమాజశాస్త్ర విభాగం నుంచి కొత్తూరు ప్రమోద్ కుమార్ డాక్టరేట్ సాధించారు. డాక్టర్ పరాంకుశం వెంకట రమణ, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో "షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల అభివృద్ధిలో విద్యా పథకాల ప్రభావం" (స్పెషల్ రిఫరెన్స్ వరంగల్) అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి కొత్తూరు ప్రమోద్ కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. ప్రమోద్ కుమార్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూనే తన పరిశోధనను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందిచారు...

## బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెలకుర్తి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెలకుర్తి.చంద్ర శేఖరా చారి నియమితులయ్యారు. చే నెంబర్ అంబర్ పేట్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దివంగత బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ శత జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా వెలకుర్తి చంద్ర శేఖరా చారి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెలకుర్తి చంద్రశేఖర చారి మాట్లాడుతూ బీహార్ దివంగత మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ శత జయంతి సందర్భంగా ఆయనకు భారతరత్న లభించడం హర్షనీ యమన్నారు. తనను ఎల్బీనగర్ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నియమిం చడం ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యత లకు పూర్తి న్యాయం చేస్తానని వెలకుర్తి అన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, గొడుగు మహేష్ యాదవ్, జాజుల లింగం గౌడ్, బడే సాబ్, మహేష్, గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల,లతా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

**పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా విద్యార్థులకు క్రీడల పోటీలను ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ అందజేయనున్నట్లు తెలిపారు

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకే జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు..

**సురక్షితమైన డ్రైవింగ్ ను వాహన చోదకులు అలవర్చుకోవాలి**

**ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలి**

**యాదాద్రి జిల్లా రవాణా శాఖ అధికారి జి. రవీందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి






రోడ్డు ప్రమాదాలను నివారిద్దామ్.. ట్రాఫిక్ నిబంధనలను ప్రార్థిద్దాం, విధిగా ప్రతి పౌరుడు జాగ్రత్తలను పాటించాలన్న నినాదంతో 15-01-2024 నుండి 14-02-2024 వరకు జాతీయ భద్రత మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి జిల్లా రవాణా శాఖ అధికారి జి రవీందర్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన అవగాహన కారిక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం ఆయన ఆటో డ్రైవర్లు ను ఉద్దేశించి మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించకూడదని, మద్యం సేవించి ఆటోలను నడపరాదని, ప్రతి ఒక్క ఆటోకు ఫిట్నెస్ మరియు ఇన్సూరెన్స్ అర్హత కలిగి ఉండాలని,, లైసెన్సులు లేని వాహనాలకు వెంటనే లైసెన్సు తీసుకోవాలని, రాంగ్ రూట్లో ఆటోలు నడపవద్దని ఆయన కోరారు. 15 మార్చ్ 2010న సుందర కమిటీ సిఫారసుల మేరకు దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల భద్రత విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని ఆయన వివరించారు. ట్రాఫిక్ నిబంధనల గురించి ముఖ్యంగా వాహనదారులకు, పాదచారులైన ప్రజలకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రారంభించిందని తెలిపారు. అంతేగాక వాహనాలు నడిపే వారు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే పరిణామాల గురించి జిల్లా రవాణా శాఖ అధికారి రవీందర్ ప్రజలకు వివరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలిపారు. వాహన చోదకులు సురక్షితమైన డ్రైవింగ్ చేసే అలవాట్లను అలవర్చుకోవాలని అంతేకాక వారిని చైతన్య పరిచేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపట్టి ప్రచారాలు , కార్యక్రమాలను అందరి సహకారంతో చేపట్టనున్నమని తెలిపారు. ఎటువంటి పరిస్థితులలో వాహనాలను నడిపే డ్రైవర్లు నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకోవడం తో వారి కుటుంబాల నష్టం వాటిల్లుతుందన్నారు. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం, గుంతల వద్ద జాగ్రత్తగా వాహనాలు నడపకపోవడంతో ఎన్నో మరణాలు సంభవిస్తున్నాయని వాటిని తగ్గించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన వారోత్సవాలు జరుపుతున్నామని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని యాదాద్రి భువనగిరి జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి జి. రవీందర్ వివరించారు. సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కోసం రవాణా శాఖ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు, ఆటోల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించేందుకు సహకరించాలని ఆయన డిటిఓతో కోరారు. అనంతరం శాలువాతో పూలమాలలతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్, నాయకులు జిన్న నరసింహ, గణేష్, సాయి, సురేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీశైలం, చంద్రయ్య, డానియల్, వెంకటేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఖమ్మం బోనకల్ బస్ స్టాండ్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు రంగవల్లులు పోటి నిర్వహించారు. ఈ సంధర్బంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఓటే వజ్రాయుధమని,ప్రతి ఓటరూ తన ఓటు హక్కు విలువ తెలుసుకోవాలని అర్హత కల్గిన వారు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులు,సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ బయ్యరపు అశోక్ మాట్లాడుతు ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైనదని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపిఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ గూగులోత్ లక్ష్మణ్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నలినిశ్రీ, సూపరెంట్ తన్నీరు రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి దామళ్ళ కిరణ్,రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు

**పర్సన్ ఇంచార్జ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువత, పాఠకులు, విద్యార్థులకు ఉపయోగంగా ఉండే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తదనుగుణంగా చర్యలు చేపట్టాలని పర్సన్ ఇంచార్జ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరము బడ్జెట్ అంచనాలపై సమీక్షించి కమిటీ సభ్యులు 7 అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ నిర్వహణ వ్యయంనకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలను రూపొందించి, సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖ, తెలంగాణా హైద్రాబాదు వారి ఆమోదము నిమిత్తం జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమావేశమై సమావేశంలో ప్రాధాన్యత అంశాలపై చర్చించి కమిటీ ఆమోదము కోరుతూ తీర్మానించడం జరిగింది. సమావేశంలో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, ఏఎం.ఓ రవికుమార్, డిప్యూటీ లైబ్రరియన్ వి.అర్జున్, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బి స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ

**బూత్ లెవెల్ ఎజెంట్స్ సమావేశానికి హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్ష తన నిర్వహించిన బూత్ లెవెల్ కన్వీనర్ల శిక్షణ శిబిర కార్యక్రమానికి హాజరైన కూకట్పల్లి నియోజకవర్గ బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, డివిజన్ అధ్యక్షులు. మహిళా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూ హెచ్ ఆధ్వర్యంలో 10 కిమీ క్రాస్ కంట్రీ పురుషుల, మహిళల టీమ్ సెలెక్షన్స్

**వైస్ ఛాన్సెలర్ కట్టా నరసింహ రెడ్డి ప్రోత్సహం, తో క్రీడాకారు లకు మంచి శిక్షణ అందించటంలో వారి కృషి మరువలేనిది**

**ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జెఎన్ టియూ హెచ్ ఆధ్వర్యంలో క్రాస్ కంట్రీ టీమ్ మెన్ ఉమెన్స్ సెలక్షన్స్ ను యూనివర్సిటీ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు మార్చి లొ జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్ లొ పాల్గొన వచ్చునని యూనివర్సిటీ ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ తెలిపారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ కట్టా నరసింహ రెడ్డి ప్రోత్సహం, సహాయ సహకారాలతో క్రీడాకారు లకు మంచి శిక్షణ తో పాటు వసతి, సదుపాయాలు అందించటంలో వారి కృషి మరువలేనిది. అని ఈ సందర్భంగా ఫీజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ తెలియజేసారు.. ఈ క్రాస్ కంట్రీ టీమ్ సెలెక్షన్స్ మెన్ ఉమెన్స్ పోటీలు, ఎస్ ఆర్ టి ఏం యూనివర్సిటీ నాందేడ్, మహారాష్ట్ర లొ మార్చి 10 నుండి 12 వ తారీకు వరకు జరిగే ఛాంపియన్ షిప్ లొ పాల్గొనన్నారని, జె ఎన్ టి యూ యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ ఎస్ దిలీప్ తెలిపారు.

## టిఎస్‌పిఎస్‌సి టీమ్ రెడీ

(మొదటి పేజీ తరువాయి)..

డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి గతనెల 11న రాజీనామా చేశారు. సభ్యులు ఆర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ బండి లింగారెడ్డి, కారం రవీందర్‌రెడ్డి గతనెల 13న రాజీనామాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు సమర్పించారు. వారి రాజీనామాలను గవర్నర్ ఈనెల 10న ఆమోదించారు. ఈనెల 19న మరో సభ్యురాలు సుమిత్రా ఆనంద్ తనోబా గవర్నర్‌కు రాజీనామా లేఖను పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన కోట్ల అరుణకుమారి మాత్రమే సభ్యురాలిగా కొనసాగుతున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు సభ్యులను నియమించడంతో ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీలో ఆరుగురు సభ్యులున్నారు. నలుగురు సభ్యులను నియమించడానికి అవకాశమున్నది. త్వరలోనే వారి నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలుస్తున్నది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
26-01-2024


## మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి అధికారులు, ప్రభుత్వ ప్రయివేటు కళాశాలల ప్రిన్సిపాళ్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లాలో మైనర్ విద్యార్థులు గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలకు దగ్గర ఉన్న కిరాణా, పాన్ షాపులపై నిఘా పెట్టాలని, అక్కడ సిగరెట్, పొగాకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం ఉన్న పిల్లలను దోషులుగా కాకుండా, బాధితులుగా పరిగణించి వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని ఆయన అన్నారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించి, అవగాహన కల్పించాలని, ఈ దిశగా ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయాలని కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల కట్టడికి, తయారు, రవాణాదారులపై ఉక్కుపాదం మోపాలని, పోలీస్, ఎక్సైజ్, రవాణా, విద్యా సంబంధిత శాఖలన్ని సమన్వయంతో పనిచేయాలన్నారు. సమీక్షలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణాపై గట్టి నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గంజాయి సేవన పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కళాశాలల్లో కౌన్సిలర్లను నియమించాలని, యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటుచేసి ప్రతి విద్యార్థిని పరిశీలన చేయాలన్నారు. విద్యార్థి ప్రవర్తనలో మార్పు గమనిస్తే, అట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, డిసిహెచ్ఎస్ డా. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూలో జాతీయ ఓటర్ల దినోత్సవం..

**ఓటు హక్కు ప్రజల చేతుల్లో ఆయుధంలాంటిది..**

**ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి...**

**రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఓటు అనేది ప్రజల చేతుల్లో ఆయుధమని దానిని తప్పకుండా వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గురువారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కూకట్పల్లిలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో జరిగిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిధిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ... ఓటు హక్కు ప్రజల చేతుల్లో ఆయుధమని... దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఓటు వేసి మంచి భవిష్యత్తును నిర్ణయించడం అనేది మన చేతుల్లో ఉందన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కును మొదటిసారి వినియోంచుకున్న యువత ఎంతో ఆనందంగా ఓటు వేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికలు ఎంతో విజయవంతం అయ్యాయని... రాష్ట్ర వ్యాప్తంగా 3.26 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంతో ఆనందకరమన్నారు. ఈ ఎన్నికలు దేశానికి రోల్ మోడల్ గా నిలిచాయని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఓటింగ్ విషయంలో ముఖ్యంగా యువత ఓటింగ్ రోజును సెలవు రోజుగా కాకుండా తమ భవిష్యత్తును నిర్ణయించే రోజుగా భావించి తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గవర్నర్ కోరారు. హైదరాబాద్ లోని ఐటీ కంపెనీలకు కూడా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేకంగా ఓటు హక్కు ఉన్న వారిని వినియోగించుకునేలా సెలవులు ఇచ్చేలా సౌకర్యాలు కల్పించిందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రాధాన్యతను ఆమె తెలిపారు. ఓటు అంటే బుల్లెట్ అని అనుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న వారు ఈ ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో ఉండటం గర్వించదగిన విషయమని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. ఓటు హక్కు అనేది ఒక బాధ్యగా భావించి యువత తప్పకుండా తమ ఓటు వేయాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ వారు పోలింగ్ బూతులలో తగిన వసతులు కలిపించాలని అన్నారు. పోలింగ్ బూత్ల వద్దకు రాలేని దివ్యాంగులు, వృద్ధుల కోసం ఇంటి వద్ద నుంచే ఓటు వేసే విధంగా కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మంచివారిని ఎన్నుకుంటే సుపరిపాలన అందించగలరని తెలుపుతూ భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని... దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి మాట్లాడుతూ... 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అసెంబ్లీ ఎన్నికలను రాష్ట్రంలో ఇటీవల విజయవంతం చేసినందుకు ఎన్నికల అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా అబ్రహాంలింకన్ మాటలను ఆయన గుర్తు చేశారు. యువత ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాల్సిందిగా పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువత ఓటు వేయాలని తెలిపారు. ప్రస్తుతం ఓటు శాతం గ్రామీణ ప్రాంతాల్లో పెరగగా... హైదరాబాద్ వంటి పట్టణాల్లో తగ్గిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాలు, పట్టణాల్లో ఓటింగ్ శాతం పెరిగేందుకు మరింత కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ముఖ్యంగా యువత ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన వికాస్రాజ్ మాట్లాడుతూ.... 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 2011 నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా కొత్తగా ఓటర్ల నమోదుకు సంబంధించి కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారు 9.99,667 ఓటర్లు నమోదైనట్లు వివరించారు. అలాగే 2023 సంవత్సరంలో 7.50 లక్షల మంది ఓటర్లు ఉన్నారని... ఫిబ్రవరి 8వ తేదీ వరకు మరింత పెరుగుతుందన్నారు. అలాగే ఆన్లైన్లో, బీఎల్వోల ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని వికాస్ రాజ్ కోరారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా జరిగాయని... 80 సంవత్సరాలు నిండిన వారు, దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్కు ముందుగా పోలీసులు గౌరవ వందనం చేయగా... రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి, సీఈవో వికాస్రాజ్, అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ గౌతమ్ తదితరులు పుష్ప గుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, ఆయా పోటీల్లో విజేతలైన విద్యార్థులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, అధికారులు అందచేశారు. ఎపిక్ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడండి గెలుపు మనదే

(మొదటి పేజీ తరువాయి)..

కాంగ్రెస్ రాష్ట్రంలో ఓడించిందని, లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'మనం ప్రజల మధ్య ఉంటే గెలుస్తాం.లేకపోతే ఓడిపోతాం' అంటూ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. క్యాడర్ గ్రామ, బూత్ స్థాయిలో పని చేయాలని సూచించారు. గ్రామ, బూత్ స్థాయిలో పని చేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా పని చేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి కార్యకర్తల కృషి ఫలితంగా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో అప్పుడే రెండు గ్యారంటీలు అమలు చేశామని గుర్తు చేశారు. తమ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం అన్ని గ్యారంటీలనూ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాహుల్ మణిపూర్ నుంచి భారత్ న్యాయ యాత్ర ప్రారంభిస్తే యాత్రకు బీజేపీ అడ్డంకులు సృష్టిస్తున్నదని చెప్పారు. అయినా రాహుల్‌గాంధీ ధైర్యంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. యువత, మహిళ, దళిత, గిరిజన ప్రజల కోసం రాహుల్‌గాంధీ కష్టపడుతున్నారని వివరించారు. ఇక్కడ కష్టపడి ఎలాంటి ఫలితాలు తెచ్చారో దేశంలో కూడా అలాంటి ఫలితాలను తేవాలని ఆకాక్షించారు. ఇక్కడ ప్రభుత్వ పని తీరు, రేవంత్ రెడ్డి పని తీరు ఆదర్శంగా ఉందని అభినందించారు.

**బీజేపీ కూల్చే పార్టీ%ెూ%కాంగ్రెస్ నిర్మించే పార్టీ.**

ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు ఎక్కడ బలహీనంగా ఉంటే అక్కడ ప్రభుత్వాలను పడగోడతారని ఖర్గే చెప్పారు.అయితే కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వాలను నిర్మిస్తుందని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో సమస్యలపై మాట్లాడితే ఎంపీలను సస్పెండ్ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 146 మంది ఎంపీలను సస్పెండ్ చేశారన్నారు. మోడీ పదేండ్లుగా అన్ని సంస్థలను నాశనం చేశారని ఆరోపించారు. ఆయన కుట్రలను బహిర్గతం చేస్తామన్నారు.

## ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అమరుల్లా ఖాన్ లకు శుభాకాంక్షలు...!

**టీజేఎస్ చిన్నగూడూరు మండల అధ్యక్షులు గాడిపల్లి అనిల్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమరుల్లా ఖాన్ నియామకం కావడం సంతోషకరంగా ఉందని తెలంగాణ జన సమితి చిన్న గూడూరు మండల అధ్యక్షులు గాడిపెల్లి అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వారికి చిన్నగూడూరు మండల టీజేఎస్ పక్షాన హృదయ పూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను నియమించినందుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన,అలుపుఎరుగాని ఉద్యమ బాటసారి టి జె ఎస్ అధినేత ఉద్యమ నాయకుడికి గుర్తుంచిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానకి ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలిపారు.



రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్స్ (బిఎల్ఏ) సమావేశంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడి యంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బూత్ ఏజెంట్‌లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

## రేవంత్ క్షమాపణ చెప్పాలి..

(మొదటి పేజీ తరువాయి)..

పరిపాలన ఢిల్లీ నుంచి జరుగుతుందని ముందే చెప్పినం ప్రస్తుతం అదే జరుగుతుంది. రాష్ట్రం దివాలా తీసిందని చెబుతూనే ముఖ్యమంత్రికి కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకు కడుతున్నారు. ఉన్న క్యాంపు కార్యాలయాన్ని పక్కనపెట్టి కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకో ప్రజలకు చెప్పాలి. కేవలం భేషజాల వల్లనే రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ వాడలేదు. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా కొత్తవి కట్టుకుంటాపోతే ఎట్లా? అవసరం లేని భవనాలు కట్టడానికి రేవంత్ రెడ్డికి డబ్బులు వస్తున్నాయి కానీ రైతుబంధుకు నిధులు వేయడానికి రావట్లేదు. ఒకప్పుడు ప్రభుత్వ సలహాదారులు వద్దు అంటూ గతంలో కోర్టులో కేసు వేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు రాజకీయ నిరుద్యోగులను సలహాదారులుగా నియమించుకుంటున్నారు. ప్రభుత్వాన్ని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపైన ఉపముఖ్యమంత్రి భట్టి మాటల దాడి చేశారు. తాజాగా భట్టి ఒక సమావేశంలో ఇదే తీరుగా మాట్లాడారు. అంతర్జాతీయ సంస్థలు, మల్టి నేషనల్ కంపెనీల వలన సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యోగ, ఉపాధి కల్పన భూతద్దం వెతికి చూసిన కనిపించవు అంటూ ఉపముఖ్యమంత్రి భట్టి ఒకవైపు మాట్లాడుతుంటే ముఖ్యమంత్రి మాత్రం ఆదే అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాల కుదురుచుకుంటున్నారు. మరి భట్టి విక్రమార్క ఎంఎన్‌సి కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్న రేవంత్‌రెడ్డిపైన మాట్లాడుతున్నారా భట్టి చెప్పాలె. భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చూస్తుంటే రేవంత్‌రెడ్డి దావోస్ ఎందుకు పోయిండ్రో చెప్పాలని ప్రశ్నించినట్లు ఉంది. ఇది ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపైన ఉప ముఖ్యమంత్రి భట్టి చేసిన మాటల దాడి లెక్క ఉంది. పది సంవత్సరాలపాటు అదానీని రాష్ట్రానికి వస్తామన్న రానివ్వలేదు. ఆదానీ పెట్టుబడులు మోడీకే లాభం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఈరోజు ఒప్పందం ఎలా చేసుకున్నారో చెప్పాలి. ఒకవైపు రాహుల్ గాంధీ, అదానీని తిడుతుంటే ఇక్కడ రేవంత్ రెడ్డి మాత్రం ఆయనతో ఒప్పందం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక ముఖ్యమంత్రిని ఐదు సంవత్సరాలు కొనసాగించిన చరిత్ర లేదు. ఒకాయన నేనే నెంబర్ 2 అంటాడు. ఉప ముఖ్యమంత్రి భార్య మాత్రం మిగతా లీడర్లని పారాషూట్ లీడర్లు అంటుంది. ఇంకోయాన నా మాటనే చెల్లుతుంది అంటారు. ఇట్లా అనేక వైరుధ్యాల మధ్యన ఈ ప్రభుత్వం కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఎన్ని రకాల దృష్టి మరలచే ప్రయత్నాలు చేసినా 420 హామీల అమలు చేసేలా వెంటాడుతాం. గతంలో నేను దావోస్ పోయినప్పుడు స్విస్ బ్యాంకులో డబ్బులు దాచుకున్నామంటూ విమర్శలు చేశారు. మరి గతంలో మాట్లాడిన ఉత్తమకుమార్‌రెడ్డిలాంటోళ్లు దావోస్ బోగస్ అనే విషయం పైన ఇప్పుడు మాట్లాడాలి' అని కెటిఆర్ డిమాండ్ చేశారు.

**పార్లమెంట్ స్థానాల వారీగా సన్నాహక సమావేశాలను విజయవంతంగా పూర్తి**

పార్లమెంట్ స్థానాల వారీగా సన్నాహక సమావేశాలను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని వెల్లడించారు. త్వరలో 30,000 మంది సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. 14 అసెంబ్లీ స్థానాలను స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయామని తెలిపారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ కార్మికుల అతి ఉత్సాహం

**శ్రీరాముని ఫ్లెక్సీలను తొలగించి చెత్త బండిలో పడేసిన వైనం**

**మున్సిపల్ సిబ్బంది తీరుపై ఆగ్రహించిన నేతలు**

**శంకర్‌పల్లి చౌరస్తాలో ఆందోళన చేపట్టిన హిందు వాహిని కార్యకర్తలు**

**ఆందోళన విరమింపచేసిన సీఐ, మున్సిపల్ కమిషనర్**






టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో గురువారం దారుణం చోటుచేసుకుంది. హిందువుల మనోభావాలను దెబ్బతీసే రీతిలో వ్యవహరించిన మున్సిపల్ కార్మిక సిబ్బందిపై స్థానిక ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హిందు వాహిని కార్యకర్తలు, వివిధ పార్టీల స్థానిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల బాల రాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీరాముని ఫ్లెక్సీలను తొలగించి, చెత్త బండ్లలో తరలించుటను నిరసిస్తూ.. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. స్వచ్ఛందంగా వ్యాపారస్తులు తమ దుకాణాలను కొద్దిసేపు మూసివేశారు. సీఐ వినాయక రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ జోక్యంతో ఆందోళనకారులు ధర్నా విరమింపజేశారు. డిటెక్టివ్ సిఐ నాగరాజు, ఎస్ఐలు సంతోష్ రెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066